అమృతాంజనము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1, కలకత్తా-7.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 68

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 9-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

1895 నుంచి నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్ జ్యూలర్స్
313, ESPLANADE, MADRAS-1

తుంగభద్రజలాలసప్లయి: ఆంధ్రుల హక్కుకు మైసూరు తిరస్కారం

భారత పాకిస్తాన్‌ల కాల్వనీటి తగాదా

వారం రోజుల్లో బ్యాంకు నివేదిక

లాహోరు, జూన్ 7: ప్రపంచ బ్యాంకు కోరిన సమాచారాన్ని ఖరారుచేసి పంపేందుకు పాకిస్తాన్ సింధునదీజల సలహాసంఘం నేడు సమావేశమైంది. కాల్వనీటి వివాద పరిష్కారానికి చరిత్రాత్మకంగా రూపొందించిన పథకానికి సంబంధించిన కొన్ని వివరాలను ప్రపంచ బ్యాంకు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ నెల పదవ తేదీకి యీ సంఘం యీ పనిని పూర్తి చేసి, 15-వ తేదీకి బ్యాంకుకు తెలియజేస్తుందని తెలుస్తోంది.

నీటి పరిధరాకు పాకిస్తాన్ చేసిన నే ప్రత్యామ్నాయ ఏర్పాట్లకయ్యే ఖర్చు కూడా ప్రపంచ బ్యాంకుకు అందజేసే సమాచారంలో ఉన్నదని సలహాసంఘం అధ్యక్షుడు శ్రీ మొయినుద్దీన్ తెలిపారు. ఈసంఘం ఖరారుచేసిన సమాచారాన్ని న్యూయార్క్ ఇంజనీరు జాన్ బి. డ్రిప్కా పరిశీలిస్తారని కూడా ఆయన తెలిపారు.

ప్రపంచ బ్యాంకు పథకాన్ని రూపొందించడంలో డ్రిప్కా సహాయం చేశారు. ఈయన నేడు కరాచీ నుండి ఇక్కడకు వచ్చారు.

ఈ సంఘ సమావేశంలో బ్రిటిష్ ఇంజనీరు ఎ. ఆర్. బి. ఎడ్జ్‌కంబ్ కూడా పాల్గొంటారు.

భారత, పాకిస్తాన్ ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో వచ్చే ఆగస్టు నెలలో లండన్‌లో సమావేశం జరగవచ్చునని కరాచీలో నేడు పత్రికా ప్రకటన జారీచేయబడింది. ఈ సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి శ్రీ మొయినుద్దీన్ నాయకత్వం వహిస్తారు.

కాశ్మీర్ సమస్య

అధ్యక్షులకు విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 7: కాశ్మీర్ సమస్యను సమంజసంగా పరిష్కరించటానికి స్నేహపూర్వక సంప్రతింపులద్వారా గట్టిప్రయత్నం చేయవలెనని భారత రాష్ట్రపతికీ, పాకిస్తాన్ అధ్యక్షునికీ భారత జాతీయ కాశ్మీర్ యువజన మండలి విజ్ఞప్తిచేసింది.

ఈ మండలి సాంవత్సరిక మహాసభ ఇవ్వాళ ఇక్కడ జరిగింది.

పరిష్కారం సాధ్యంఅయ్యేవరకూ ఉభయప్రభుత్వాలూ ఇప్పుడున్న స్థితిని యథాతథంగా వుంచటానికి గట్టికృషి చేయాలనీ, రెండు దేశాలమధ్య ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఆపుచేయాలనీ మహాసభ తీర్మానించింది.

అమదాచల ఆరోహణ యత్నం

బ్రిటిష్ బృందంలో ఇద్దరి మృతి

కఠ్మాండూ, జూన్ 7: అమదాబల పర్వతం ఆరోహించబోయిన బ్రిటిష్ బృందం అరుగురిలో ఇద్దరు ఆ ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు కబురు వచ్చింది. ఈ విషాద సంఘటన మే 21-న జరిగిందిట.

చనిపోయినవారి పేర్లు శ్రీ ఎం. జె. హారిస్, శ్రీ జి. టి. ఫ్రేజర్ అని ఆ బృందం నాయకుడు శ్రీ ఎమిలిస్ జోన్స్ కబురు చేశారు.

22,500 అడుగుల ఎత్తువుండి, ప్రపంచంలోని కష్టమైన పర్వతాలలో ఒకటిగా పేరొందిన ఈ పర్వతాన్ని ఆరోహించే ప్రయత్నాన్ని ఇంతటితో విరమించి, వెనక్కి వస్తున్నట్లుకూడా శ్రీ జోన్స్ తెలిపారు.

శ్రీ గ్రిగరీ అనే మరో బ్రిటిష్ పర్వతారోహకుడు నిరుడు ఈ పర్వతం ఆరోహించటానికి ప్రయత్నించి, అది అసాధ్యమని గ్రహించి విరమించాడు.

నేపాల్ లో యీ నేపథ్యంలో వివిధ బృందాలు నాలుగు పర్వతాలను ఆరోహించటానికి బయలుదేరాయి. కాని ఒక్కటీ విజయం సాధించలేదు. పైగా ధవళగిరి ఆరోహణ ప్రయత్నంలో ఇద్దరూ, హిమచూలీ ఆరోహణ ప్రయత్నంలో ఒకరూ, ఇప్పుడు ఈ ఇద్దరూ మొత్తం అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు.

విద్యుత్ ఆఘాతంవల్ల ఒక స్త్రీ మరణం

ఇద్దరు పిల్లలకు ప్రమాదస్థితి

హైదరాబాదు, జూన్ 8: బీగం బజార్ లోని ఒక ఇంట్లో ప్రమాదవశాత్ విద్యుచ్ఛక్తి ఫాన్ తగిలి ఒక స్త్రీ చనిపోయింది. యిద్దరు పిల్లలు స్పృహ తప్పి పడిపోయారు.

ఈ స్త్రీ నిన్న ఉదయం తమ ఇంట్లోంచి ప్రక్క ఇంటికి వెడుతున్న విద్యుత్ తీగను ముట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆమె స్పృహతప్పి పడిపోయింది. కొద్ది నిమిషాలకు పొలబోయిన బజారు వెళ్ళి ఆమె కొడుకు ఒకడు వచ్చి స్పృహతప్పి పడివున్న తల్లిని తాకాడు. వాంతో వాడు స్పృహతప్పి పడిపోయాడు. అదే విధంగా మరో పిల్లవాడికి జరిగింది. పొరుగున వున్న ఒకరు వచ్చి ఈ దుష్పరిణామాలను చూచి ఈ ముగ్గురినీ ఉస్మానియా ఆస్పత్రికి చేర్చాడు. అక్కడ తల్లి చనిపోయింది. పిల్లలమీద చికిత్స జరుగుతోంది.

హైదరాబాద్‌లో వర్షాలు

హైదరాబాదు, జూన్ 7: బీగంపేట విమానాశ్రయంలోని వాతావరణ పరిశీలనకేంద్రంవారి నూతన సమాచారం ప్రకారం హైదరాబాదులో ఈసంవత్సరంవర్షాలు ముందుగా ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. 48 గంటల్లో రాజధానిలో వర్షం పడవచ్చును. మొదట్లో జూన్ 11 నుండి వానలు పడవచ్చునని కొన్నారు. ఇవ్వాళ మధ్యాహ్నం నగరంలో జల్లులుపడ్డాయి. ఆకాశం మబ్బుగావుంది.

విజయవాడలో ఒకవారంరోజులు ముందుగానే వర్షం ప్రారంభమైంది. నాలుగురోజులనుంచి ఇక్కడ వానపడుతూవుంది. ఇంతవరకు 2.5 అంగుళాల వానపడింది. జూన్ 2 వ తేదీనే కాలవలకు నీరువదిలారు.

తిరువేంద్రం, జూన్ 7: రాష్ట్రప్రభుత్వం నెలకొల్పిన పెపికో చట్రాల ఫ్యాక్టరీకి ఈవేళ పరిశ్రమలమంత్రి శ్రీ కె. పి. గోపాలన్ ప్రారంభోత్సవం జరిపారు. ఈకొత్త ఫ్యాక్టరీని ప్రభుత్వ రబ్బరు ఫ్యాక్టరీకి అనుబంధంగా ఏర్పాటు చేశారు. రు 7 లక్షల వ్యయంతో నెలకొల్పిన ఈఫ్యాక్టరీలో 60 మంది కార్మికులకు పని లభిస్తుంది.



కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ, మొన్న మద్రాస్ త్యాగరాయనగరంలోని బాలమందిరంలో శ్రీనివాస అయ్యంగార్ స్మారకఆస్పత్రిబ్లాకుకు, రుక్మిణీలక్ష్మీపతిస్మారక నర్సరీపాఠశాలకు ప్రారంభోత్సవంజరిపారు.

వేతన సంఘ నివేదిక మంత్రులకు సమర్పణ

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 8: "వేతనసంఘంసిఫార్సులలోని లోపాలనుగూర్చి పరిశీలించేనిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంవారి నివేదిక అందింది. దానిని మంత్రివర్గసభ్యులందరికీ పంపుతున్నారు" అని ఇవ్వాళ ఉదయం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికాప్రతినిధులతో చెప్పారు.

అయితే ఇవ్వాళ ఉదయం కేంద్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నివేదిక చర్చకు రాలేదని తెలుస్తోంది.

"నివేదిక చాలా భాగుంది" అని ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. "అందులో శ్రీ రంగారెడ్డి తీసుకున్న శ్రద్ధ సువ్యక్తమౌతోంది" అనికూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రతినిధి యింకా యిలా చెప్పారు: "ని వేదిక ఆలస్యం అయిందనటం అసంగతంగా వుంది. శ్రీ కళావెంకట్రావుగారు చనిపోయి రెండు నెలలు దాటలేదు. రెండునెలలు ఏమంత దీర్ఘమైన కాలం కాదు."

"క్విట్ పర్కు జే" నాడు కార్యాలయాలకు వచ్చినవారికి ఒక అడ్వాన్సు ఇంక్రిమెంటు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వ ప్రతినిధి ధృవపరచారు. "ఇందువలన వంట నే ఎంత ఖర్చు అవుతుందో చెప్పలేను కాని తెలంగాణా ఉద్యోగులలో నూటికి 97 గురు ఆంధ్రా ఉద్యోగులలో నూటికి 22 మంది ఈ నిర్ణయం వలన లాభం పొందుతారు. క్విట్ పర్కు జే నాడు పనిలోకి రాని వారిని శిక్షించటకు జరిగిన నిర్ణయమే అభిప్రాయంతో నేను అంగీకరించను. సరిగా పని చేసినవారిని బహూకరించటం ప్రభుత్వానికి మామూలే. 1946 లో యస్. జి. ఓ. ల సమ్మె జరిగినప్పుడు మద్రాసు ప్రభుత్వం కూడా ఇల్లాంటి చర్య తీసుకుంది. ఇందులో అపూర్వం ఏమీ లేదు" అని ఆయన అన్నారు.

విద్యావిధానం

డా॥ శ్రీ మాలి హితవు

పాట్నా, జూన్ 7: దేశవ్యాప్తంగా ప్రాతిపదిక విద్యావిధానాన్ని అమలు చేయకలిగేందుకు, ఈ విద్యావిధానాన్ని సంక్షిప్తపరచి ఆచరణకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇవ్వాలని కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీ మాలి ఈవేళ ఇక్కడ మధ్యప్రదేశ్ ప్రాతిపదిక విద్యామండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ హితవు చెప్పారు.

డా॥ శ్రీ మాలి తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: "ప్రాతిపదిక విద్యావిధానం ఇంతవరకు వ్యాప్తిలోకి రాలేకపోయింది. ఇందుకు కారణం కొంతమంది పండితులు ఈ విద్యావిధానంపట్ల తమ భావాలను మార్చుకోలేకపోవటమే. ఈ విద్యావ్యాప్తిని కేవలం గ్రామాలకుమాత్రమే పరిమితంచేసి, పట్టణాలకు పాతవిద్యావిధానమేఉండాలని వాదించటం శుద్ధహరపాటు. ఇలాంటి వాదాలవల్లనే అనవసరమైన గందరగోళం బయలుదేరింది. పట్టణాలకు, పల్లెలకు విడివిడిగా విద్యావిధానాలు కావాలనుకోవటం తప్పు. దేశంలోని పాఠశాలలన్నింటిని ప్రస్తుతం ప్రాతిపదిక పాఠశాలలుగా మార్చటం సాధ్యంకాకపోయినా అన్నిపాఠశాలల్లోను ఈ విద్యావిధానికి సంబంధించిన కొన్ని సూత్రాలను ప్రవేశపెట్టటం మంచిది. పిల్లలలోని సృజనాత్మక శక్తులను అభివృద్ధిపరచటమే ఈ విద్యావిధానం లక్ష్యం కాబట్టి, దీనిని ప్రస్తుత పాఠశాలలలో అమలు చేయడానికి ఎక్కువ శ్రమపడనవసరం లేదు."

వస్త్రాల ఎగుమతి

తగ్గింపుపై చర్చలు

బొంబాయి, జూన్ 7: బ్రిటన్‌కు వస్త్రాల ఎగుమతిని స్వచ్ఛందంగా తగ్గించే విషయంపై చర్చించడానికి వెళ్ళిన భారతి నూలుమిల్లుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కస్తూర్ భాయ్ లాల్ భాయ్ నేడు లండన్ నుండి ఇక్కడకు తిరిగి వచ్చారు. ఈ చర్చలు పూర్తి కాలేదనీ, తిరువాతి ఇవి కొనసాగుతాయనీ ఆయన తెలిపారు. వివరాలను చెప్పడానికి ఆయన అంగీకరించలేదు. కాని ఉభయదేశాల ప్రతినిధుల మధ్య ఏవిధమైన అంగీకారమూ కుదరలేదని తెలిసింది.

"విమాన నౌక"

లండన్, జూన్ 7: బ్రిటన్ ప్రయోగించిన విమాన నౌక నేడు జయప్రదంగా ప్రయాణం చేసింది. ఇది పల్లెం ఆకారంలో ఉంది. దీని పేరు "వర్ క్రాఫ్." ఇది సగం విమానంగాను, సగం నౌకగాను ఉంది. ఇది నీటిలోను, గాలిలోనుకూడా ప్రయాణం చేస్తుంది. నేటి మధ్యాహ్నం దీనిని సముద్రంపై వదలగా నీటికి అంటీ అంటకుండా గాలిలో తేలియాడుతూ ప్రయాణం చేసింది.

పల్లెలు పట్టణాల మధ్య పోటీకూడదు

శ్రీ మొరార్జీ సలహా

బెంగుళూరు, జూన్ 7: దేశ సుభాగ్యాన్ని ఇనుమడింపజేయడానికి పల్లెలు, పట్టణాలుకూడా ముఖ్యమైనవనీ, ఈ రెండింటి మధ్య పోటీ కూడదనీ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈవేళ నగరపాలక సంఘం ఏర్పాటు చేసిన విందు సందర్భంలో హితవు చెప్పారు.

పొదుపు సంఘం సిఫార్సులకు రాష్ట్రప్రభుత్వ ఆమోదం

రెండు కార్యాలయాలో 48 మంది తగ్గింపు: రు 125 వేలు ఆదా

హైదరాబాదు, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇవ్వాళ పొదుపు సంఘం సిఫార్సులను ఆమోదించి, భవనాల ప్రధాన ఇంజనీరు, దేశీయ వైద్యం స్పెషల్ ఆఫీసరు కార్యాలయాల్లో కొంత సిబ్బందిని తగ్గించాలని నిశ్చయించారు.

మంత్రివర్గంవారు ఇవ్వాళ తీసుకున్న ఈ నిర్ణయం ఫలితంగా సాలీనా భవనాల ప్రధాన ఇంజనీరు కార్యాలయంలో లక్ష రూపాయలు దేశీయ వైద్యం ప్రత్యేకోద్యోగి కార్యాలయంలో 25 వేల రూపాయల ఖర్చు తగ్గుతుందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

తగ్గించే ఉద్యోగులు చాల కొద్దిగా వుండగలరని వారిని ఇతర శాఖలలోకి చేర్చుకునే అవకాశం వుందనీఅన్నారు.

మంత్రివర్గంవారి ఈ నిర్ణయ ఫలితంగా ప్రధాన ఇంజనీరు కార్యాలయంలో ఒక టెక్నికల్ అసిస్టెంటు, ఒక రిజిస్ట్రారు, అయిదుగురు జూనియర్ ఇంజనీరు, ఒక సబ్ ఓవర్ సీరు, తగ్గుతారు. 17 ఇతర ఉద్యోగాలు రద్దు అవుతాయి. దేశీయవైద్యం ప్రత్యేకోద్యోగి కార్యాలయంలో లోయరు డివిజన్ గుమాస్తా ఉద్యోగాలుగాని, చిన్న తరగతి పనులుగాని మొత్తం 23 రద్దు అవుతాయి.

అరబ్ రిపబ్లిక్, లెబనాన్ ఆర్థిక ఒప్పందం

కైరో, జూన్ 7: అరబ్ రిపబ్లిక్, లెబనాన్ ప్రభుత్వాలు నేడు ఆర్థిక ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనివల్ల సిరియా, లెబనాన్‌లమధ్య తిరిగే కార్లపై సుంకం తగ్గుతుంది. లెబనాన్ తరఫున ఆ దేశ ప్రధాని కరామీ ఈ రిపబ్లిక్ తరఫున ఆర్థిక మంత్రి కైసునీ సంతకాలు చేశారు.

కరామీ రేపు లెబనాన్‌కు వెడుతున్నారు.

ఆలంపురం, గద్వాల భూములకు ఇచ్చేది లేదని స్పష్టీకరణ

కేంద్ర మధ్యవర్తిత్వం అవసరమని మంత్రి శ్రీ నరసింగరావు ప్రకటన

హైదరాబాదు, జూన్ 7: అలంపురం, గద్వాలతాలూకాలలో 70 వేల ఎకరాలభూమిని సాగుచేయటానికి కావలసిన జలం తనకు రావాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హక్కును, మైసూర్ ప్రభుత్వం ఆమోదించలేదని రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ శాఖమంత్రి శ్రీ జి. వి. నరసింగరావు నేడిక్కడ వెల్లడిచేశారు. ఈ విషయాన్ని పరిశీలించటంకోసం కొన్ని పత్రాలను తమకు పంపవలసిందిగా మైసూర్ ప్రభుత్వాన్ని అభ్యర్థించామనీ, వీటిని పరిశీలించినమీదట ఉభయ ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి రాలేనిపక్షంలో, యిక అప్పుడు యీ విషయాన్ని కేంద్రప్రభుత్వం తీర్పుకు నివేదించాలని నిర్ణయం జరిగిందనీ మంత్రి తెలియజేశారు.

తుంగభద్రప్రాజెక్టులో యింకా అపరిష్కృతంగా నిలిచివున్న సమస్యలకు ఒక పరిష్కారాన్ని కనిపెట్టేందుకు నిమిత్తం, ఆంధ్రప్రదేశ్, మైసూర్‌ల మధ్య ఒక అంతరాష్ట్ర సమావేశం బెంగుళూర్ లో ఏర్పాటైంది.

శ్రీ నరసింగరావు, రెండు రోజుల పాటు జరిగిన యీ సమావేశంలో పాల్గొనాక నే డిక్కడికి తిరిగివచ్చారు.

లోగడ ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలో ఉంటూ, యిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చేరిపోయిన అలంపురం, గద్వాల తాలూకాలలో 70 వేల ఎకరాలను సాగుచేయటానికి కావలసిన జలం తనకు రావలసిఉన్నట్లు ఆంధ్రప్రదేశ్, యీ సమావేశంలో ప్రతిపాదించిందని పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పబ్లిక్ వర్క్స్ మంత్రి తెలియజేశారు. మొదటచేసిన పథకం ప్రకారం, మైసూర్ యీ నీటిని విడుదలచేయవలసి ఉన్నదని కూడా వివరించారు.

తుంగభద్ర జలాలను ఆఖరున ఎట్లా పంచుకోవలసిఉన్నదీ యీ సమావేశంలో చర్చ జరిగిందనీ, ఉభయ రాష్ట్రాల ప్రధాన ఇంజనీర్లు యీ విషయాన్ని అనంతరం పరిశీలించేందుకు వీలుగా, యీచర్చలను యింకా కొంతకాలానికి వాయిదా వేశామనీ శ్రీ నరసింగరావు చెప్పారు. ప్రధాన ఇంజనీర్ల నివేదికలు అందినమీదట మళ్ళీ యీ అంశం చర్చకు వస్తుందన్నారు.

ఆంధ్ర, మైసూర్ ప్రభుత్వాలు సమష్టిగా నిర్వహించదలచిన రాళ్ళోలీబండ ప్రాజెక్టుపై గూడా చర్చ జరిగిందనీ, యీ ప్రాజెక్టుమూలంగా మైసూర్‌లో 7200 ఎకరాలకు, ఆంధ్రప్రదేశ్‌లో 110 వేల ఎకరాలకు నీరు లభిస్తుందనీ మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ప్రధాన నిర్మాణాలు (హెడ్ వర్క్స్) మైసూర్ ప్రాంతంలో ఉంటవి.

"ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు రకాల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సూచించింది. 1. ప్రాజెక్టు హెడ్ వర్క్స్ ప్రాంతాన్ని ఆంధ్రకు బదలీచేసి దీనికబదులు ఆంధ్ర నుంచి వేరే కొంత ప్రదేశాన్ని తీసుకోవటం. 2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెడ్ వర్క్స్‌ను నిర్వహించేటట్లు అనుమతించటం 3. హెడ్ వర్క్స్ నిర్వహణకు ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులతో ఒక సంస్థను నెలకొల్పటం.

మైసూర్ ప్రధాన ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఇంజనీర్‌తో సంప్రదించి కనీసం యీ సంవత్సరం అయినా, నీటిసప్లయిని క్రమబద్ధం చేయాలని యీ సమావేశం నిర్ణయించింది. ఒక సంవత్సరం పిమ్మట, యీ విషయమై తుది నిర్ణయం జరుగుతుంది' అని శ్రీ నరసింగరావు తెలియజేశారు.

ఈ సమావేశంలో మైసూరు ప్రతినిధులుగా ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప, పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ డి. కె. శ్రీనివాసాచార్, ప్రధాన ఇంజనీర్ శ్రీ ఆర్. ఎల్. రాజు, విద్యుచ్ఛక్తిమండలి ప్రధాన ఇంజనీర్ శ్రీ జె. యల్. డిసా, అంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జి. వి. నరసింగరావు, పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, ప్రధాన ఇంజనీర్ శ్రీ వి. ఆర్. వెంకట్రామన్ నీటి వనరుల ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ శ్రీ యల్. వెంకటకృష్ణఅయ్యర్, విద్యుచ్ఛక్తిశాఖ ప్రధానఇంజనీర్ శ్రీఅబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

మైసూర్ పబ్లిక్‌వర్క్స్ మంత్రి ప్రకటన

బెంగుళూరు, జూన్ 7: తుంగభద్ర ప్రాజెక్టు జలాలను, యింకా యితర ప్రయోజనాలను" ఆంధ్ర పంచుకోవటంతోపాటు యింకా ఆ పరిష్కృతులగా ఉన్న యితర అంశాలను గురించి అంతర్రాష్ట్రమంత్రుల సమావేశం నిన్న యిక్కడ చర్చించింది.

తెలంగాణా ప్రాంతంలోని అలంపురం, గద్వాల తాలూకాలలో దాదాపు 50-60 వేల ఎకరాలను సాగుచేయటానికి ఎడమగట్టు కాలువనీటిలో తనకు వాటాయి వచ్చాలన్న ఆంధ్ర హక్కునుగురించి, తుంగభద్ర మిగులు జలాల తుదిపంపిణీని గురించి యీసమావేశంలో చర్చనడిచింది నిమైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప, యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

తిరిగివనంబర్ మొదటి వారంలో టుంగభద్రాబాదు వద్ద యీ చర్చలను కొనసాగించటానికి నిర్ణయం జరిగిందని గూడా వీరు చెప్పారు.

ఎడమగట్టు కాలువ జలాలపై ఆంధ్ర హక్కులను ప్రస్తావించి శ్రీ చెన్నబసప్ప యింకా యీవిధంగా తెలియజేశారు: ఈ పథకాన్ని ఆమోదించేటప్పుడు మొదటి హైదరాబాద్ ప్రభుత్వానికి, ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వానికి, యీ అంశంపై ఒక ఒప్పందం కుదిరింది. తెలంగాణాలోని గద్వాల్, అలంపురం తాలూకాలకు నీటిని సరఫరాచేసే విషయమై గూడా అప్పట్లో పరిశీలన జరిగింది. ఎడమగట్టుకాలువకు నీరు లభింపజేయటంతోపాటు, సమస్తవిషయాలను పరిశీలించినమీదట, యీ ఎడమగట్టు కాలువను రిజర్వాయర్ నుంచి 141 వ మైలు వరకు తీసుకొనిపోవాలని హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది. అప్పుడు వారు ప్రాజెక్టును మంజూరు చేశారు. 141 మైలువరకు, యీ కాలువ ఆయకట్టు ప్రాంతాలకు కావలసిన నీరు లభించేటట్లు, కాలువను, పంటకాలువలను రూపొందించటం జరిగింది. ఈ ప్రాంతం రీ లక్షల 60 వేల ఎకరాలదాకా ఉంటుంది. గద్వాల, అలంపురం తాలూకాలలో దాదాపు 60-70 వేల ఎకరాలను సాగు చేయటానికి నీటిని సప్లయిచేసే విషయం, అప్పట్లో ప్రాజెక్టును మంజూరు చేసేటప్పుడే వచ్చిందని ఆంధ్ర వాదిస్తున్నది. పైగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంక్రింద గూడా ఎడమగట్టు కాలువలో తనకు వాటా రావలసి ఉన్నదని ఆంధ్ర ప్రభుత్వం అంటున్నది.

ఆంధ్ర యింకో విషయాన్ని గూడా

(2 వ పేజీ చూడుము)

జెనీవా చర్చలలో తీవ్రపరిస్థితి

చర్చలు సఫలంకావాలని పాశ్చాత్యవర్గాల భావం

జెనీవా, జూన్ 8: బెర్లిన్ సమస్యపై అంగీకారానికివచ్చే ప్రయత్నంలో అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులసభ అత్యంత తీవ్రపరిస్థితిని ఎదుర్కొనున్నదని నిన్నరాత్రి విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు జరుపుతున్న రహస్య సంభాషణలు సఫలంకాకపోతే, ఈ సమావేశంభగ్నమైనట్లేనని ఈ వర్గాలవారు అంటున్నారు. అయితే సమావేశం విఫలం కావడం కన్నా సఫలం కావడానికే అవకాశాలు అధికంగా ఉన్నట్లు పాశ్చాత్య ప్రతినిధివర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఈ విదేశాంగ మంత్రుల సమావేశంలో పరిణమించిన అంగీకారాన్ని అధినేతల సభకు అందజేస్తారు.

బందిపోటు దొంగ నవాబ్‌సింగ్ అరెస్టు

జయపూర్, జూన్ 8: గజదొంగ నవాబ్ సింగ్ అగ్రసోదరుడు బందిపోటు అయిన నవాబ్ సింగ్ ను పోలీసులు దోల్‌పూర్ గ్రామంవద్ద అరెస్టు చేశారని అధికారులవల్ల తెలుస్తున్నది. పోలీసులు నవాబ్ సింగువద్ద 2, 500 రూపాయల రొక్కం పరిపరముకొన్నారు.

వస్త్రాల ఎగుమతి

తగ్గింపుపై చర్చలు

బొంబాయి, జూన్ 7: బ్రిటన్‌కు వస్త్రాల ఎగుమతిని స్వచ్ఛందంగా తగ్గించే విషయంపై చర్చించడానికి వెళ్ళిన భారతి నూలుమిల్లుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కస్తూర్ భాయ్ లాల్ భాయ్ నేడు లండన్ నుండి ఇక్కడకు తిరిగి వచ్చారు. ఈ చర్చలు పూర్తి కాలేదనీ, తిరువాతి ఇవి కొనసాగుతాయనీ ఆయన తెలిపారు. వివరాలను చెప్పడానికి ఆయన అంగీకరించలేదు. కాని ఉభయదేశాల ప్రతినిధుల మధ్య ఏవిధమైన అంగీకారమూ కుదరలేదని తెలిసింది.

అపార్థాలు —

ఉన్నమాటంటే పులుకెందుకు? ఇతరుల తిండి తినేవాళ్లకెందుకోయింత పౌరుషం?

ఉన్నదంతింటున్నప్పుడవమానించావు. అయినా నిన్ను నేను క్షమిస్తున్నాను. కాని భగవంతుడు నిన్ను క్షమించడు. క్షమించడు రాధా!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి "ఇల్లరికం" లో చూడండి
నవయుగ రిలీజ్.

NVKR. Advtg.

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ 1959 సం॥ జూన్ 9 మంగళవారం
మం॥ తృతీయ 22.27 పుష్యమి సూర్యోదయం 3-19
వర్జ్యం 14-22 ల 15-5 వ.
శు॥ చతుర్థి జూన్ 10 బుధవారం
బు॥ చతుర్థి 23-24 పుష్య రా 4-50
వర్జ్యం 11-49 ల 13-32 వ.

ఆంధ్రపత్రిక

ఒకులేయది మొవరించిన
పరకర యప్రియము తన మనంబున కగు దా
నా సంకు నది సేయుటకిని
పరాయణము పరమదరుదవతములాకెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ
మంగళ వారం

కేరళ అశాంతి

మొన్న కోయంబత్తూరు నుంచి ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళబోయేముందు ప్రధాని నెహ్రూ కేరళ పరిస్థితులపట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచారు. ఈ విషయంలో ప్రధానమంత్రి ఇంత ఆవేదన చూపించడం ఇదే మొదటిసారి. కేరళ రాష్ట్ర వ్యవహారాలను తలచుకొని ఇటీవల కొన్నాళ్ళనుంచీ తాము బాధపడుతున్నట్లు, ఉదక మండలానికి వచ్చిన తర్వాత తాము తెలుసుకున్న సంగతుల ఫలితంగా ఈ బాధ, ఆందోళనా ఇంకా ఎక్కువైనట్లు కూడా ప్రధానమంత్రి తెలియజేశారు. అందుచేతే, ఆ రాష్ట్రంలో అత్యంత ప్రమాదభరితమైన పరిస్థితి ఆసన్నమైనదనీ, ప్రజలు శాంతియుతపద్ధతులనే అనుసరించవలసివుంటుందనీ, అంతర్జాతీయ సమస్యలు సైతం శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరే మనం స్వంత విషయాలలో హింసకు, బలప్రయోగానికిదిగడంఅనుచితమనీ గట్టిగా హెచ్చరికచేశారు. అక్కడి ప్రజలలో ఏర్పడివున్న అవిశ్వాస భావంతొలగిపోయేట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తించవలసి వుంటుందని హితవుచెప్పారు.

కుల మత తత్వాలకు, రాజకీయ వైషమ్యాలకు పుట్టగా వుంటున్న కేరళ వ్యవహారాలు, ప్రస్తుతం అత్యంత విషమస్థితికి వస్తున్నట్లు కనబడుతున్నప్పటికీ, కొత్తగా ఏర్పడినవిమోత్రం కాదు. ఆ రాష్ట్రంలో వేరేపక్షం పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్న కారణంచేత వారి విషయాలలో జోక్యం కలిగించుకోవడం ఇష్టంలేక ఇన్నాళ్లూ తామే మీతో మాట్లాడలేదని శ్రీ నెహ్రూ అంటున్నారు. వారి విధానాలు తమకు నచ్చనప్పుడు, వారి కార్యకలాపాలు కొన్ని ప్రజాస్వామ్య రాజ్యాంగ ఆశయాలకు భిన్నంగావున్నవని తోచినప్పుడు ప్రధాని తమ అభిప్రాయమేమిటో ఇదివరకే స్పష్టంగా వ్యాఖ్యానించి వుండవలసింది. వ్యవహారం మితిమీరి వచ్చేవరకూ మౌనంగా వుండడం వహించడం వల్ల ఇలాంటి చిక్కులు ఏర్పడడంలో ఆశ్చర్యంలేదు. ప్రధాని ఈ ధోరణిని ముందే గమనించి తగిన హెచ్చరిక చేయకపోవడం విచారకరమైన విషయం.

ప్రధాని నెహ్రూ ఇప్పుడు చెబుతున్న హితోక్తులను కేరళ ప్రభుత్వం పాటించే ధోరణిలో లేనట్లు కనబడుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఏ పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా వున్నట్లు ప్రకటిస్తున్నారు. పరిస్థితి ఇంతకు ద్రిక్తంగా తయారైనప్పటికీ ప్రతిపక్షాలతో సంప్రతించడానికి వారు ఇష్టపడడం లేదు. ప్రభుత్వం మీద ఏర్పడిన అవిశ్వాసాన్ని తొలగించుకోవాలని సలహా ఇస్తే ఇతర రాష్ట్రాలలోమాత్రం ఈ అవిశ్వాసం లేదా అని ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. ఇది ఉద్రిక్తపరిస్థితులు ఉపశమించడానికి సహాయపడే ధోరణికాదు.

జూన్ 1-న తెరువవలసిన పాఠశాలలను 15-వ తేదీకి వాయిదావేశారు; కళాశాలలను వచ్చేనెలగాని తెరువరు. ఈ లోపుగా ఉభయపక్షాలు సంఘర్షణకు సిద్ధపడుతున్నవి. లేదు 12-న 'విముక్తి దిన' ప్రదర్శనలు ఏవిధంగావుండబోతున్నవో ఊహించలేము. ఈపరిస్థితులలో కేంద్రప్రభుత్వం మౌనంగావుండి లాభంలేదు; ఇంత అశాంతికి దారితీసిన కేరళ విద్యాచట్టం అమలును రాష్ట్రప్రభుత్వం కొంతకాలంపాటు విరమించేట్లు చేయడం ఉత్తమం. చట్టం అమలు వాయిదావేసినందువల్ల వచ్చే నష్టమేమీ వుండబోదు.

హరిజన్ హాస్టళ్ల నిర్వహణ

సాంఘిక సేవకుల సలహా

హైదరాబాదు, జూన్ 7: ప్రభుత్వ హాస్టళ్లను స్వాధీనం చేసుకునేబదులు రాష్ట్రంలోని హరిజన్ హాస్టళ్ళ నిర్వహణను అజమాయిషీచేసే నిమిత్తం అనధికార సభ్యులతో ఒక సంఘమును ప్రభుత్వం ఏర్పాటుచేయాలనే సూచన ఒకటి వచ్చింది.

నిన్న ఉదయం శాసనసభ్యుల వసతి గృహంలో జరిగిన సాంఘిక సేవకుల సభలో చేసిన తీర్మానంలో పైసూచన జరిగింది. సమావేశానికి శ్రీ ఎస్. నాగప్ప అధ్యక్షత వహించారు.

హరిజనులు, గిరిజనులు, క్రైస్తవులు, ఇంకా తిరిగి వెనుకబడినవారి అభివృద్ధిని కాంక్షించే పత్రిక నొకదానిని స్థాపించాలని మరొక తీర్మానంచేశారు.

అనాథికార సంఘంవారు ఇచ్చిన సూచనలను పాటించని హాస్టళ్ళ యాజమాన్యమును రద్దుచేసి ప్రక్కన బాగా పనిచేస్తున్న వానితో కలిపివేయాలని హరిజన్ హాస్టళ్ళకు సంబంధించిన తీర్మానంలో మరొకసూచన చేశారు.

ఆగస్టు మొదటివారంలో వెనుకబడిన తరగతుల సమావేశమును హైదరాబాదులో జరిపించుటకు శ్రీ వేముల సూర్యయ్యకు అధికారం ఇచ్చారు.

శ్రీ నాగప్ప ముఖ్యమంత్రితోనూ, విద్యామంత్రితోనూ రాయబారవర్గం జరిపిన చర్చలను కార్యకర్తలకు వివరించేశాను. శ్రీయుతులు వడాలి జయసూర్యనారాయణ, దాసరి సంజీవరావు, వరేంద్ర వెంకటసుబ్బయ్య, యం. కె. దానం, ఎ. చలమయ్య, జి. కృపలాని కూడా మాట్లాడారు.

సోషలిస్ట్ పార్టీపై శ్రీ నెహ్రూ విమర్శ

పార్టీఅధ్యక్షుని సమాధానం

మధిపుర, జూన్ 7: సోషలిస్టు పార్టీని పేరెత్తకుండా విమర్శించబడులు, ఆ పార్టీచేసిన తీర్మానాలను, పార్టీ విధానాన్ని శ్రీ నెహ్రూ ప్రత్యక్షంగా విమర్శిస్తేనే బాగుండేదని సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ భూపేంద్ర నారాయణ్ మండల్ అన్నారు.

ఈ 1 న పాట్నాలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"సోషలిజంలో నమ్మకం ఉన్నదని చెప్పుకొనే ఒక చిన్న పార్టీ - ప్రజా సోషలిస్టుపార్టీలో చిన్న చీలిక - ఒకటి ఉంది. ఆ పార్టీ ప్రకటనలను తీర్మానాలను చదివితే సంగీత ప్రవాసనం మాదిరిగా ఉంటుంది."

ప్రధాని ఇంతవరకూ మౌనంగా ఉండి ఇప్పుడు సోషలిస్టు పార్టీని విమర్శించడం ఆశ్చర్యంగా ఉన్నదనీ, పార్టీని పరోక్షంగా కాక ప్రత్యక్షంగానే విమర్శిస్తే బాగుండేదని శ్రీమండల్ అన్నారు. తమ పార్టీ కొన్ని ప్రాథమిక సమస్యలను చేర్కొన్నదనీ, గత నిర్ణయం, భాష, సత్యాగ్రహం మొదలైన అనేక విషయాలలో విధానాన్ని రూపొందించుకొన్నదనీ కూడా ఆయన అన్నారు.

జపాన్‌లో కేంద్ర పరిశ్రమల మంత్రి పర్యటన

టోక్యో, జూన్ 8: జపాన్ సాంకేతిక సహకారంతో భారతదేశంలో [illegible] రెయిన్ మొదలైన కొత్త పరిశ్రమలను నెలకొల్పే విషయంలో ఇక్కడి పారిశ్రామిక వర్గాలతో, అభివృద్ధిలోనున్న చర్చించడానికి భారత పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా ఈనెల యిరవైమంచి ఇక్కడికి వచ్చారు.

కేరళ ప్రతిపక్షాలతో చర్చలు నిరర్థకం

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

బొంబాయి, జూన్ 7: కేరళ ప్రభుత్వంపై ధ్వజం ఎత్తిన మతవాదులు, కులతత్వవాదులు సాగిస్తున్న ఆందోళనను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ "ప్రజావెల్లువ" అని అభివర్ణించడం తనకు చాలా విచారాన్ని కల్గించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఇక్కడ శివాజీ పార్కులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

"కేరళలో ఈ మతశక్తులకు కేథలిక్కు చర్చి, నాయర్ సర్వీస్ సొసైటీలు నాయకత్వం వహిస్తున్నాయి. ఈ రెండు సంస్థలు కేరళ ప్రభుత్వం తలపెట్టిన విద్యాసంస్కరణలను, భూమి సంస్కరణలను, ఇంకా ఇతర సంస్కరణలను ప్రతిఘటిస్తున్నాయి. కేరళ రాష్ట్ర కాంగ్రెసుసంఘంకూడా వీరిని బలపరుస్తున్నది. ప్రజా సోషలిస్టు, రివల్యూషనరీ సోషలిస్టులు, ముస్లింలీగు వారుగూడా ఈ మతశక్తులను బలపరుస్తున్నారు. ఇటువంటి పరమ అభివృద్ధి నిరోధకమైన ఉద్యమానికి ప్రధానమంత్రి కలతబు ఇవ్వడం చూస్తే, ఆశ్చర్యాన్ని, విచారాన్ని గూడా కల్గిస్తున్నది" అని గూడా శ్రీ నంబూద్రి చెప్పారు.

మతతత్వం పైన, కులతత్వం పైన ఆధారపడి వ్యవహారంచేసే పక్షాలను ఖండించడంలో పూర్వం ప్రధానమంత్రివెనుకాడేవారుకారు. రాజకీయాలలోమతాన్ని తీసుకువచ్చి పెడితే, ఆయనకు ఎంతోకష్టంగావుండేది. అయితే అప్పుడు ఆ పార్టీలు (ముస్లిం లీగు వంటివి) కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తూ వుండేవి. ఇప్పుడు అవి కాంగ్రెస్‌ను బలపరుస్తున్నాయి. అందుచేతనే శ్రీ నెహ్రూ ఇప్పుడు ఈమతపక్షాల వికారాన్ని చూచి గూడా కళ్ళు మూసుకుంటున్నారు అని కేరళ ముఖ్యమంత్రి విమర్శించారు.

ప్రధానమంత్రి కులతత్వ మతతత్వాలను స్థూలంగా ఖండించినా, కేరళలో జరుగుతున్నదాన్ని గూర్చి మెత్తగా మాట్లాడారు. కేరళలో జరుగుతున్న అభ్యుదయపు పనులమీద ప్రజాస్వామిక కార్యక్రమాలమీద కేథలిక్కు చర్చి, నాయర్ సర్వీస్ సొసైటీలు ధ్వజం ఎత్తాయి. ఇప్పుడు ఇది కమ్యూనిస్టులమీద సాగుతోందనుకోండి; కాని కాంగ్రెస్ మీద వీళ్ళు ధ్వజం ఎత్తరని ఎక్కడాలేదు. నాగపూర్ తీర్మానాలను అమలు జరపడానికి కాంగ్రెస్‌ని జాయి తీరో పని మొదలుపెట్టినప్పుడు ఈ ధ్వజం వారిమీదకు గూడా తిరుగుతుంది, కాంగ్రెస్ వారు పరిస్థితులను అంతవరకు తెచ్చుకునే మనుష్యులు కాదనుకోండి. నాగపూర్ తీర్మానాలను వారు సరిగ్గా అమలుజరుపుతారని నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. ఒకవేళ, వాళ్ళు, ఆ తీర్మానాలను అమలుజరిపితే, అప్పుడు వారుగూడా, మేము ఇప్పుడు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితినే ఎదుర్కొనవలసివస్తుంది. కేథలిక్కు చర్చి, ఇతర అభివృద్ధి నిరోధకులు తప్పకుండా, అప్పుడు, కాంగ్రెస్ మీద ధ్వజం ఎత్తుతారు.

ఇప్పుడు దేశంలో అప్పుడే అభివృద్ధి నిరోధకుల ఉద్యమం బయలుదేరడమే ఇంగుకు గుర్తు. ఆ అభివృద్ధి నిరోధకులు కన్సర్వేటివ్ పార్టీనిగూడా పెట్టాలనుకుంటున్నారు. ఈ పార్టీలో మనుష్యులు ఎవరోచూస్తే, కాంగ్రెస్‌లో నే వుంటూ, భూమి సంస్కరణలను వ్యతిరేకిస్తున్న వాళ్ళు, ఎవరవరో, తెలిసిపోతుంది. దేశంలో అభ్యుదయకారి సంస్కరణలను ప్రవేశపెట్టేపక్షం ఏది అయినాసరే, దానిమీద, ప్రతీపవాదులంతా-వారు హిందువులు కానీయండి, ముస్లింలు కానీయండి, క్రైస్తవులు కానీయండి, పరమ నాస్తికులు కానీయండి - ధ్వజం ఎత్తితీరుతారు.

"ప్రధానమంత్రి అన్నట్లు కేరళలో ప్రజావెల్లువ తలఎత్తలేదని నేను అనను. కాని అది ఆయన అనుకుంటున్నటువంటిది కాదు. నిజమైన ప్రజావెల్లువ కేరళలలో తలఎత్తింది. గ్రామాలలోను, పట్టణాలలోనువున్న బీదజనంలో ఈ పల్లవ జల్లి విరుస్తోంది. వ్యవసాయదారులు, కార్మికులు, వృత్తికారులు, తక్కువజీతపు ఉద్యోగస్తులు బాగా సంతోషిస్తున్నారు. చేసిన వాగ్దానాలను సాధ్యమైనంతలో మేము ఎట్లా పాటిస్తున్నదీచూచి, వారిలో ఈ పల్లవ వెల్లువచికింది. రాష్ట్రంలోవున్న బహుసమస్యను మేము ఏవిధంగా పరిష్కరిస్తున్నదీచూచి ఒక్క కేరళ ప్రజానీకమేకాదు, అఖిలభారత ప్రజాస్వామిక ప్రజానీకంగూడా సంతోషిస్తోంది. ఈ నిజమైన ప్రజావెల్లువ అండగా, అఖిలభారత ప్రజాస్వామిక ప్రజానీకం అండగా, కేరళలోని ఈ మతశక్తుల భ్రాంతిమాత్రపు ప్రజావెల్లువను నిష్కర్షగా ఓడించి పారవేస్తాము.

శ్రీ నంబూద్రి కేరళ వ్యవహారాలను గురించి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో గూడా గోష్ఠి జరిపారు. ఇందులో ఆయన ఇల్లా చెప్పారు: ప్రధానమంత్రి నిన్న చేసిన విజ్ఞప్తిలో హింసను, దౌర్జన్యాన్ని నిరసించడం నాకు సంతోషంగా వుంది. అయితే ఆయన కేరళలో వున్నదనుకుంటున్న అసంతృప్తిని గురించి అతిశయోక్తులు చెప్పారు. అంతేగాక, తమ పక్షమైన కాంగ్రెస్ అంటే వున్న అసంతృప్తిని గూర్చి మాట్లాడక దాటివేశారు.

"కేరళలో కొట్టాయం, ఎర్నాకులం మొదలైన రెండు మూడు జిల్లాల్లో తప్ప, తక్కిన జిల్లాలో విద్యాచట్టం వ్యతిరేకోద్యమాన్ని బలపరుస్తున్న వాళ్ళెవళ్ళూ లేరు. ఆ తక్కిన జిల్లాలలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, రక్షకులు, అంతా విద్యాచట్టాన్ని బలపరుస్తున్నారు. ఆ ఖరికి కొట్టాయం, ఎర్నాకులం మొదలైన ప్రాంతాలలో గూడా, అందరూ, ఈ చట్టాన్ని వ్యతిరేకించడం లేదు. అక్కడగూడా ఈ చట్టాన్ని బలపరుస్తున్నవాళ్ళు వున్నారు.

"ప్రధానమంత్రి కేవళలోపర్యటిస్తే, పరిస్థితులు చక్కబడగలవన్న భావం నాకులేదు. అందుకే నేను ఆయన్ను మారాష్ట్రంలో పర్యటించవలసిందిగా అర్థించివుండలేదు. కేరళలో కేథలిక్కు చర్చి, నాయర్ సర్వీసు సొసైటీలు, శ్రీ నెహ్రూమాటను పట్టించుకోవు. ఆ సంస్థలసెద్దలురాష్ట్రంలో ఏకూడ ఒక పని చెయ్యాలనుకుంటున్నాకు. వారికి శ్రీ నెహ్రూమాట ఒట్టిదు. పోతే కేరళ కాంగ్రెస్ వారైనా, శ్రీ నెహ్రూమాట వినవచ్చుగదా అని అంటారు. అందులో గూడా వాకు నమ్మకంలేదు. ఎందుచేతనంటే ఈ మధ్యనే ఆయనకు, కేరళ కాంగ్రెస్ వారులకు మధ్య మంతనాలు జరిగేవున్నాయి. కాని వారిలో మార్పేమీ వచ్చినట్లు లేదు. ఈ ఉద్యమం ఫలితంగా కేరళలో అక్కడా, ఇక్కడా, కొన్ని దౌర్జన్యపు పనులు జరగవచ్చు. కాని పరిస్థితిమాత్రం అదుపుదాటే ఎత్తులేదు. అట్లా దాటిపోనివ్వము. మేము అన్నింటికి సిద్ధపడే తగు ప్రయత్నాలు చేస్తూవున్నాము. ఇంతకీ కేరళలో ఈ ఆందోళన ఎంతోకాలం సాగదు. అందుకు తగిన కట్టుదిట్టాలన్నీ చేశాము.

"కేరళలో స్కూళ్ళమీద ఉద్యమాన్ని కేథలిక్కు బిషప్పులు చేపడిస్తున్నారు. వీరు తమ అనుచరులకు, స్కూళ్లకు యజమానులకు, బడులు తెరవద్దని శ్రీముఖాలు పంపించారు. ఇదంతా బడులు సరకుడుకోసం అని జరుగుతోందంటున్నారు. అయితే ఈ బడులను ఎవ్వరూ ఏమీ చెయ్యబోవడంలేదు. కాని ఈ బిషప్పులే ఇతర పాఠశాలలుకూడా బంద్ అయ్యేట్లు చేసేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు ఇప్పుడు ఆయుధాలనుగూడా ప్రోగుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

"ఈ విద్యాచట్టాన్ని గురించి ప్రతిపక్షాలతో మాట్లాడి ఏదో ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనుకోవచ్చుగదా, అంటారు. అది సాధ్యపడేట్లు కన్పించడం లేదు. ఈ ప్రతిపక్షులు విద్యాచట్టాన్ని గూర్చి చేస్తున్న విమర్శలను బట్టి, అందులో చెయ్యవలసిన మార్పులన్నీ చెయ్యనే చేశాము. కాని వారి కోసం ఈ చట్టంమీదకాదు. కేరళ ప్రభుత్వంమీద. మేము, మూటా ముల్లీ కట్టుకొని, అధికారంలోంచి వెళ్ళిపోవాలిట; ఇంతకన్నా తక్కువపని ఏదిజరిగినా వారికి సంతృప్తి కల్గదు. ఏమైనా ఇప్పుడు గూడా విద్యాచట్టంలో కొన్ని మార్పులు చెయ్యడానికి మేము సిద్ధంగానే వున్నాము.'

శ్రీ నెహ్రూ ప్రకటనపై శ్రీ అజయ్‌ఘోష్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 7: కేరళ రాష్ట్ర పరిస్థితిని గురించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన చాలా ఆశాభంగం కలిగించిందంటూ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నేడు ఒక ప్రకటన చేశారు.

కేరళ కాంగ్రెసు వాదులు అక్కడి మంత్రి వర్గంపై చేసిన ఆరోపణలనే కాక, వారు అవలంబిస్తున్న వివిధోపాయాలను కూడా ప్రధానమంత్రి ఆమోదించినట్లు కాంగ్రెస్ వారు ప్రధాని ప్రకటనకు తాత్పర్యం చెప్పగలరని శ్రీ ఘోష్ అభిప్రాయ పడ్డారు.

కాంగ్రెస్ ఎల్లప్పుడూ అనుసరిస్తున్న సిద్ధాంతాలకు కట్టుబడి వుండవలసిందిగా కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేసిన ప్రధాని నాయర్ సేవా సమాజమూ, కాథలిక్ మతపీఠం వారూ కలిసి ఏర్పాటు చేసుకొన్న కాంగ్యా చరణ మండలితో కాంగ్రెస్ వారు పెట్టుకొన్న సంబంధాన్ని గురించి ఏమీ అనకపోవటం ఆశ్చర్యకరంగా వున్నదని శ్రీ ఘోష్ విమర్శించారు. ఒకలక్ష్యంకోసం జరిగే పోరాటం కనుక ఇటువంటి 'సంబంధం' పెట్టుకోవటం ఉచితమేనని కేరళ కాంగ్రెస్ అధిపతి శ్రీ శంకర్ అన్నట్లు శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

"ప్రధానమంత్రి అసలు విషయం గురించి అసలు ఏమీ మాట్లాడలేదు. శాసనసభలో మెజారిటీ కలిగి వున్న ప్రభుత్వాన్ని మార్చటానికి బాలట్ పెట్టెమీద కాక ప్రత్యక్ష చర్య మీద ఆధారపడటం ప్రజాస్వామ్యసిద్ధాంత విహితమా లేక విరుద్ధమా అన్నదే అసలు విషయం. దీనిని గురించి శ్రీ నెహ్రూ ఇదమిద్ధంగా ఏమీ కాప్పకపోవటం శోచనీయం.

"ప్రతి రాష్ట్రంలోనూ ఇట్లా గే ప్రతికూలపక్షాలు కాంగ్రెసు ప్రభుత్వాలపై నేరారోపణలు చేసి, పరిపాలనను స్తంభింపచేయటానికీ, ప్రభుత్వాన్ని పడగొట్టటానికీ శాసనధిక్కార ఉద్యమాలకు పూనుకొంటే శ్రీ నెహ్రూ ఏమంటారు? శాంతంగా వ్యవహరించండి అని విజ్ఞప్తి చేసివూరుకొంటారా? ఇటువంటి పోరాటాలు తప్పు, ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని అనరా?

"బ్రిటిషు హయాములను అంతమొందించటానికి మనం అనుసరించినపోరాట పద్ధతులు ఈనాడు తగవని, ఇప్పుడు మనకు వున్నది రాజ్యాంగాన్ని అనుసరించి ఎన్నుకొన్న ప్రభుత్వం కనుక దీనిని మార్చటానికి అనుసరించే పద్ధతులు కూడా రాజ్యాంగ సమ్మతమైనవిగా వుండవలెననీ, ఈనాటి భారతదేశంలో ప్రత్యక్ష చర్యకు స్థానంలేదనీ శ్రీ నెహ్రూ ఎన్నోసార్లు అని వున్నారు. దేశంలోని బాధ్యతగల పార్టీలన్నీ ఈ సిద్ధాంతాలను అంగీకరించాయి. ప్రభుత్వం పదవినుంచి తప్పకోనేటట్లు చేయటానికి దేశంలో ఎక్కడ ఎటువంటి వుద్యమము ఇటీవలి సంవత్సరాలలో ప్రారంభించబడలేదు ఎవో కొన్ని కోరికలు పాధించుకోవటానికో ప్రభుత్వ విధానంలో కొన్ని మార్పులు జరిగేటట్లు చేయటానికో మాత్రమే ఉద్యమాలు జరిగాయి. కేరళలో ఇప్పుడు ప్రతికూల పక్షాలు వుద్భవించిన వుద్యమం అటువంటిది కాదు. శ్రీ నెహ్రూ ఆ ప్రకటనచేసిన రోజుకే, అంటే 6 వ తేదీన కేరళ కాంగ్రెస్ అధిపతి శ్రీ శంకర్ కమ్యూనిస్టు ప్రభుత్వంతో సమాధానానికిరావటమనేది లేదనీ, ఆ ప్రభుత్వం తొలగాలని బహిరంగంగా ప్రకటించారు.

"ప్రధానమంత్రి ఈ సంగతులన్నీ బాగా ఆలోచించాలని నా ప్రార్థన. కేరళలో ఇప్పుడొకటి జరిగితే దాని ప్రభావం లేవు దేశంఅంతటా కనపడుతుంది. దానివల్ల కాంగ్రెసుగాని, శ్రీ నెహ్రూగాని, ఆమాటకువస్తే ప్రజాస్వామ్యాన్ని, క్రమగతాభివృద్ధిని కోరే ఏ భారతీయుడు కానీ బోనోల్లని పర్యవసానాలు కలుగుతాయి." అని శ్రీ ఘోష్ అన్నారు.

ఇజేల్‌కు అరబ్ రిపబ్లిక్ అధిక్షేపణ

కైరో, జూన్ 7: అరబ్ రిపబ్లిక్ సరిహద్దులోని తమ శిక్షణ విమానాలను రెండు ఇజ్రేల్ విమానాలు ఎదుర్కొన్నాయనీ, దీనిపై యుద్ధవిరమణ సంఘానికి నిరసన తెలిపామనీ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు. తమ వెనుదొర్కొన్న ఒక ఇజ్రేల్ విమానంపై అరబ్ రిపబ్లిక్ విమానంలోని సైనికుడు కాల్పులు జరిపాడనీ, ఇందువల్ల ఇజ్రేల్ విమానం ఎడమరెక్కకు విప్పి అంటుకున్నదనీకూడా ఆయనఅన్నారు. దీనితో ఇజ్రేల్ విమానాలు వెనుకకు వెళ్ళిపోయాయన్నారు.

తెలంగాణా వృత్తి విద్యా కళాశాలల్లో ప్రవేశం

ఇంటర్‌వ్యూలపద్ధతి రద్దుచేయడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 8: తెలంగాణాలోని వృత్తి విద్యాకళాశాలల్లో విద్యార్థులను చేర్చుకునేటప్పుడు ఇంటర్వ్యూలతో నిమిత్తం లేకుండా చేయాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సును ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఆమోదించింది.

కళాశాలల్లోను విద్యా సంస్థల్లోను విద్యార్థులను చేర్చుకొనుటకు అనుసరించవలసిన పద్ధతులుగూర్చి తెలంగాణా ప్రాంతీయ సంఘం సమర్పించిన నివేదికను మంత్రివర్గం నేడు పరిశీలించింది. ఒకటి రెండు చిల్లర సిఫార్సులను తప్ప తక్కిన ముఖ్యమైన అన్ని సిఫార్సులను మంత్రివర్గం ఆమోదించింది. ఆ మోదించని సిఫార్సులను పునః పరిశీలనకు గాను ప్రాంతీయ సంఘానికి పంపాలని నిశ్చయించారు.

రాష్ట్రపతి పుత్రత్వ ప్రకారం ఈ ప్రాంతీయసంఘం నివేదికలో ఏ ఒక్క అంశాన్ని మంత్రివర్గం ఆమోదించకపోయినా ఆ నివేదిక మొత్తాన్ని గవర్నరుకుపంపించవలసివుంటుంది. దానిమీద గవర్నరు చేయవలసిన నిర్ణయంచేస్తారు. అయితే ఇప్పుడు మంత్రివర్గం ఆమోదించలేకపోయిన సిఫార్సులు చిల్లర సిఫార్సులు గనుక వానిని విరు తిరిగి ఆ సంఘం పరిశీలనకే పంపారు.

వృత్తి విద్యాకళాశాలల్లో ఇంటర్వ్యూలతో నిమిత్తంలేకుండా తెలంగాణాలో విద్యార్థులను చేర్చుకోవటం మొదలిడితే రాష్ట్రం అంతటా అమల్లో వున్న పద్ధతికి ఇదే భంగకారి కాదాఅని అడుగగా ప్రాంతీయ సంఘమే అట్లా కోరుతున్నది కాబట్టి ఆ పద్ధతిని మార్చటంలో తప్పేమీలేదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఆంధ్రలో కళాశాలల్లో ప్రవేశానికి ఇంటర్వ్యూ పద్ధతి అమల్లో వుంటుంది. అందులో మార్పు ఏమీలేదు.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పరీక్షలు

మైసూరు విశ్వవిద్యాలయం గుర్తింపు

మైసూరు, జూన్ 6: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించే బి. కాం, బి. కాం. పరీక్షలు మినహా మిగతా అన్ని పరీక్షలను ఈవేళ మైసూరు విశ్వవిద్యాలయం విద్యావిషయిక సంఘం గుర్తించింది.

వైద్యవిద్యాభ్యాసానికి నిర్వహించే ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో చేరదలచే విద్యార్థుల కనీస వయోపరిమితిని 16 సంవత్సరాలకు నిర్ణయిస్తూ భారతవైద్య మండలి చేసిన సూచనను విద్యావిషయిక సంఘం ఆమోదించింది. ఢిల్లీ విశ్వవిద్యాలయం బి. ఇ. డిగ్రీపరీక్షను, జబల్‌పూర్ విశ్వవిద్యాలయం పరీక్షలను, గుజరాత్ విశ్వవిద్యాలయం ఎం. బి. బి. ఎస్ డిగ్రీ పరీక్షను, కేరళ విశ్వవిద్యాలయం బి. కాం డిగ్రీ పరీక్షను సంఘం గుర్తించింది.

నాలుగున్నర సంవత్సరాల ఎం. బి. బి. ఎస్. కోర్సుతోపాటు, రెండున్నర సంవత్సరాల సంక్షిప్తకోర్సునుకూడా లైసెన్సియేట్సుకోసం ప్రవేశపెట్టాలని విద్యావిషయిక సంఘం తీర్మానించింది.

ఆనరరీ వైద్యాధికార్ల సంఘం

హైదరాబాదు, జూన్ 6: ఆంధ్రప్రదేశ్ ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల సంఘమునకు ప్రభుత్వం మే 12 తేదీ నుంచి రికగ్నిషన్ ఇచ్చారు.

నాగావళి వంతెన పునర్నిర్మాణం

భాగువ, జూన్ 6: వెనుకటి వరదలకు కూలిపోయిన నాగావళి వంతెనను ఇంకా అదే స్థానంలో ఉంచినందువల్ల, నదీ గమనం మారి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వరదకట్ట తెగి సుమారు 45 గ్రామాలకు తిరిగి ముప్పు రాగలదని శ్రీ గొతులచ్చన్న, శ్రీ కొర్లా హరికృష్ణ చౌదరి ఒక హెచ్చరిక చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ వంతెన శిథిలాలను తొలగించాలని సూచించారు. వంతెనకు దెబ్బ తగిలినచోట్ల మాత్రమే మరమ్మతు చేసి తిరిగి యథాస్థానంలో ఉంచితే ప్రజాధనం వృధా చేసినట్లు కాగలదని గుర్తించవలసిందిగా కోరారు. వరదబాధితులకు ఇంకా పునరావాస సౌకర్యాలు కల్పించనందుకు విచారం వెల్లడిస్తూ తక్షణం శ్రద్ధవహించాలని విజ్ఞప్తి చేశారు.

స్వతంత్ర పార్టీ లక్ష్యాలు

రాజాజీ వివరణ

మద్రాసు, జూన్ 8: నిన్న సాయంత్రం రాయపేటలోని లక్ష్మీపురం యువజన సంఘంలో మాట్లాడుతూ 'స్వతంత్రపార్టీ' అని ఏర్పడుతున్న ప్రతిపక్షంలోచేరి ఆ పార్టీ లక్ష్యసాధనకు కృషి చేయవలసిందిగా స్వయం వృత్తిగల విద్యావంతులందరికీ శ్రీ సి. రాజాగోపాలాచారి విజ్ఞప్తిచేశారు.

ఈ పార్టీ లక్ష్యాలను, కార్యక్రమాలనుగూర్చి శ్రీ సి. రాజాగోపాలాచారి ఇల్లా చెప్పారు:

"ఈ నూతన పార్టీలోకి కాంగ్రెసువారిని ఆహ్వానించదలచలేదు. దేశంలో ఇల్లాంటిపార్టీ ఒకటి కావాలనే అభిలాష ఎక్కువగా వుంది. అందువలన ఈ పార్టీ దినదిన ప్రవర్ధమానం అయి తీరుతుంది. ఈ పార్టీలో చేరినా ఈ పార్టీకి మద్దతు చేసినా ప్రధానమంత్రి ఏమో చేస్తారనుకోవటం తప్పు. కొత్త పార్టీ ఏర్పడటం మంచిదని శ్రీ నెహ్రూ అన్నారు. అది వారు కోరుకోవటం అన్నమాట అని అనుకోను. ఈస్వతంత్రపార్టీకి, ఇప్పుడు ప్రభుత్వంలో వున్న పార్టీకి తేడా చూలావుంది. ఈ పార్టీకి లక్ష్యాలు, కార్యక్రమానికి తగిన పేరు పెట్టాం. భారతదేశంలో ప్రతివారు స్వతంత్రంగా వుండాలి. పరతంత్రం పనికిరాదు. సోషలిస్టు సరళి సమాజ స్థాపనాలక్ష్యం పరతంత్రతానికి సమీపంగా వుంటుంది. అందువలన వ్యక్తి స్వాతంత్ర్యం నసించకుండా సాంఘిక న్యాయము సాంఘిక సంక్షేమము తీసుకొని రాగలిగిన పార్టీ ఒకటి అవసరం.

పనిచేసే స్వేచ్ఛవుంటే వ్

సివిల్ ఇంజనీరింగ్ కాలేజి
మచిలీపట్నం
ఎ. ఎం. ఐ. ఇ. పరీక్షలు

గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రీకు సమానముగా రికగ్నయిజు కాబడిన ఎ. ఎం. ఐ. ఇ. స్టూడెంట్‌షిప్, సెక్షన్ ఎ. బి. పరీక్షలకు శ్రేష్ఠమైన కోర్సులు పదిహేనుగురు ఆరితేరిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లచే నడపబడుచున్నవి. పి. యు. సి. ఇంటర్ (లేక సమానార్హత) బి. ఎ. లేక బి. ఎస్. సి. వారికి 4, 3, 2 సం॥ లు. 17-6-59 నుండి ప్రారంభము. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారం ఒక రూ. 1.

ఎన్. టి. జ్ఞానవకాశం,
ఎం. ఇ. ఎ. ఎం. ఐ. ఇ.
ప్రిన్సిపాల్.

సి. యస్. ఆర్. శర్మ కాలేజి,
ఒంగోలు

పై కళాశాల యీసెల 17 వ తేదిన తెరువబడును. ఈ క్రింది శాఖలలో విద్యాభోధనకు అవకాశమున్నదనియు, ప్రవేశమునకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చునని యీ, ఇందుమూలకముగా తెలుపడమైనది.

I ప్రీ యూనివర్సిటి తరగతి :
I భాగము-ఇంగ్లీషు
II ,, తెలుగు, హిందీ, సంస్కృతము
III ,, A గ్రూపు: మాథమాటిక్సు. ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ, బాటనీ మరియు జూ అలజీ.
B ,, ఎకనమిక్సు, లాజిక్సు మరియు హిస్టరీ, ఇండియన్ హిస్టరీ వగైరా. అకౌంటెన్సి వగైరా.

II మూడు సంవత్సరముల బి.ఏ. డిగ్రీ కోర్సు:
I భాగము-ఇంగ్లీషు.
తెలుగు, హిందీ, సంస్కృతము, మరియు జనరలు ఎడ్యుకేషన్.
II ,, ఈ క్రింది గ్రూపులకు అవకాశము కలదు.
(1) హిస్టరీ, ఎకనమిక్సు, పాలిటిక్సు.
(2) మాథమాటిక్సు, ఎకనమిక్సు పాలిటిక్సు.
(3) హిస్టరీ, ఎకనమిక్సు, ఫిలాసఫీ.
(4) హిస్టరీ తెలుగు, పాలిటిక్సు.
(5) పాలిటిక్సు, ఎకనమిక్సు, ఫిలాసఫీ.

III మూడు సంవత్సరముల బి. కాం. డిగ్రీ కోర్సు:
యూనివర్సిటివారిచే నిర్ణయింపబడిన శాఖలకు అవకాశము కలుగచేయబడును.

ఆంధ్ర యూనివర్సిటి యింటర్మీడియట్ పరీక్షలో తప్పిన విద్యార్థులు మూడు భాగములలోను, విడివిడిగా మాటికి 25 మార్కులు తెచ్చుకొనిన ఎడల మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సులలో ప్రవేశమునకు అర్హత కలిగియున్నారని తెలియపర్చడమైనది. ఇంటర్మీడియట్ పరీక్ష ప్యాసుఅయిన విద్యార్థులు మూడు సంవత్సరము డిగ్రీ కోర్సులలో రెండవ సంవత్సరపు తరగతులలో చేర్చుకొనబడుగురు.

